# పాటకోసం

-కొలిచపల్లి



అపురూపా! అపురూపా!

కామాక్షమ్మ పిలుపు వినిపించీ వినిపించనట్టు వినిపించింది. నవలేమో చాలా ఇంటరెస్టింగ్‌గా వుంది. మూసేసి లేవాలన్పించలేదు. రచయిత నెరేటివ్ టెక్నిక్ కట్టిపడేస్తుంటే అత్తగారి మాటలు వినీ విననట్టు వింటూ ఒక స్వప్న లోకంలా వున్నట్టుగా అలాగే చదివేసింది నవలని.

"మమ్మీకేదో ఉత్తరం వచ్చింది. వెళ్ళి ఇవ్వండ్రా" అత్తగారు మళ్ళీ పిల్లలతో బహుశః దెబ్బలాటమ మరపించడానికేమో చెబుతున్నారు.

'నేనిస్తాను... నేనిస్తాను" అంటూ రేష్మా వినీత్ మాట్లాడుకుంటూ ఒకరి చేతిలోంచి ఒకరు లాక్కొని ఉత్తరాన్ని రెండుగా చించేశారు.

"గడుగ్గాయిల్లారా ఉత్తరం చించారే. మమ్మీ చూస్తే వీపు చీరేస్తుంది" అంటూ కామాక్షమ్మ గబగబా ఉత్తరాన్ని లాక్కుంది.

ఉత్తరం చిరిగేసరికి పిల్లలిద్దరూ బిక్కచచ్చిపో యారు. నిజంగానే మమ్మీకి తెలిస్తే చంపుతుందని "నేను కాదు నానమ్మా! అంటే నేను కాదు నానమ్మా" అంటూ ఇద్దరూ ఉడాయించారు.

అపురూపకి తెలిస్తే నిజంగానే పిల్లలను బాదేస్తుం దని భయపడింది కామాక్షమ్మ. 'ఇంతకీ ఉత్తరం అంత ముఖ్యమైంది కాకుంటే బయట పారేద్దాం. ముఖ్యమైందే అయితే ఎలాగో అలాగ సర్ది చెప్పాలి' అనుకుంటూ చిరిగిపోయిన కాగితాలు ఒక దగ్గర చేర్చి చదివింది. ఉత్తరం ఆసాంతం చదివి మడిచి చెత్తబుట్టలో పడేసి ఓ నిట్టూర్పు విడిచింది.

బయట గేటు తెరుచుకోవడంతో కారు వచ్చి పోర్టికోలో ఆగింది.

'మధు వచ్చాడులా వుంది' అనుకుంటూ లేచి కిందికి వచ్చింది.

"అపురూపా! ఇప్పుడు నీకో ఉత్తరం వచ్చిందమ్మా! నీ బావ కిరణ్ ఓ నాలుగు రోజుల్లో వస్తా డట. ఇక్కడే రెండు రోజులుంటాడట" రాత్రి డైనింగ్ టేబుల్ దగ్గర భోజనాలకు కూర్చున్నప్పుడు నెమ్మదిగా చెప్పింది కామాక్షమ్మ.

అపురూపకు అత్తగారు చెప్పింది క్షణం అర్థం కాలేదు. మధు కూడా తలెత్తి ఆశ్చర్యంగా చూశాడు.

"ఎలా!...ఎలా! అతను యు.జి.లో వున్నాడు కదా!" అడిగాడు.

"అదంతా నాకేం తెలుసురా! వచ్చిన ఉత్తరాన్ని పిల్లలు చింపేస్తేమా ఏమిటో అని చదివాను. ఏదో పైత్యం రాశాడులే. మొత్తానికి ఈ నెలాఖరులో మాత్రం వచ్చి రెండు రోజులు వుంటాడట!".

అపురూప మొహం పున్నమి జాబిల్లిలా వికసిం చింది. "బావ..బావ నిజంగా వస్తాడా?"కొంచెం. తత్తరగా అంది.



## రామానాయుడు ప్రాజెక్టులు

ఇప్పటికే శత చిత్ర నిర్మాతగా గిన్నిస్ బుక్ లోకి ఎక్కనున్న రామానాయుడు లాఠీ అనే బెంగాలీ సినిమా హక్కుల్ని కొని ముందుగా మళయాలంలో తీయబోతున్నాడు. ఇది ఆయ నకి నిర్మాతగా మొదటి మళయాల సినిమా అవుతుంది. తర్వాత వరుసగా తెలుగు, తమిళ్, కన్నడ భాషల్లో తీసే ఆలోచన ఉందట. ఇవి గాక తెలుగులో బాగా ఆడిన పెళ్ళి చేసు కుందాం, శివయ్య, ప్రేమించుకుందాం రా, తోడికోడళ్ళు సినిమాలు హిందీలో రీమేక్ చేసే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారట.



"కిరణ్‌ని చూసి చాలా రోజులైంది. రెండు రోజులు సరదాగా గడపొచ్చన్నమాట" మధు తప్పని సరిగ్గా అన్నట్టన్నాడు.

"యు.జి.లో వున్నవాడు కదా! ఏ పోలీస్ వాళ్ళ యినా చూస్తే.." కొంచెం గొణిగినట్టు అంది కామాక్షమ్మ.

అపురూప ఇదేం పట్టించుకోలేదు. ఆమె మనసు దూది పింజలా తేలిపోతోంది.

ఏదోలా భోజనం ముగించి వెళ్ళి బెడ్ మీద వాలిపోయింది.

*** *** ***

కిరణ్ వస్తున్నాడన్న మాట ఆమెకు గాలిలో తేలినట్టుగా వుంది. 'ఇప్పుడెలా వున్నాడో అలా నల్లని డ్రెస్ వేసుకుని, చేతిలో తుపాకీతో ఎర్రని కళ్ళతో సినిమాలో చూపే నక్సలైట్ లాగా...'

'అమ్మో! అలా వుంటాడా..'వాట్ ఎ హేండ్‌సమ్ హి ఈజ్?'

చిన్నప్పుడు ఎలా వుండేవాళ్ళం తామిద్దరం.

బావా వాళ్ళది కరీంనగర్ జిల్లాలో పెద్దాపురం అని ఓ పల్లెటూరు.

తామేమో కరీంనగర్ హెడ్‌క్వార్టర్స్‌లో వుండే వాళ్ళం. తండ్రి బడి పంతులు. మధ్య తరగతి కుటుంబం.

సెలవుల్లో పెద్దాపురం వెళ్ళేవాళ్ళం.

బావా వాళ్ళది వ్యావసాయిక కుటుంబం. బావ చిన్నప్పుడు బొద్దుగా ముద్దుగా వుండేవాడు. తనని ఎంత ఏడ్పించేవాడు? ఊరి బయట వాళ్ళకు పెద్ద తోట వుండేది. తోటను చూడడానికి ఎడ్లబండి కట్టుకుని వెళ్ళేవాళ్ళం.

బావ కాకెంగిలి తానెప్పటికీ మరచిపోలేదు. ఏ పండు తెచ్చినా తన జేబు రుమాలు పండుపైన కప్పి తనకు ఇచ్చేవాడు. అలా జేబు రుమాలు పై నుంచి కొరికి దానిని కాకెంగిలి అని పిలిచేవాడు.

తోట పక్కనే ఓ పెద్ద చెరువు వుండేది. బావ చెరువులో దూకుతూ అలసట లేకుండా ఈదేవాడు.

మొదటిసారి చెరువు దగ్గరకు వెళ్ళినప్పుడు బావ ఈత చూసి తనకూ ఉత్సాహం వచ్చింది. ఈదటం అంటే తేలిక అనుకుని గభాల్న చెరువులో దూకింది తాను. ఇంకేముంది?

ఒక్కసారి మునిగి పైకి తేలి నీళ్ళు మింగుతూ ఓహ్..

బావ వుండబట్టి సరిపోయింది. లేకపోతే తాను.. ఇలా మళ్ళీ బావ గురించి ఆలోచించగలగడానికి ఈ భూమ్మీద వుండేదా? అది గుర్తొచ్చి కళ్ళు చమర్చాయి. బావ గబగబా ఈదుతూ వచ్చి చాలా ఒడుపుగా తనని ఒడ్డుకు చేర్చాడు. కడుపులోకి వెళ్ళిన నీళ్ళను కక్కించాడు.

ఆ రాత్రి బావ మొహంలో కనిపించిన అందో



## మనోజ్ బాజ్‌పాయ్ ఆశలు!

కొంచెం లేటయినా రామ్‌గోపాల్ వర్మ సినిమా సత్య ద్వారా పొందిన పారితోషికం కంటే ఎక్కువ పేరు సంపాదించిన మనోజ్ బాజ్‌పాయ్ తన తర్వాత సినిమా 'కౌన్' మీద చాలా ఆశలు పెట్టుకున్నాడు. ఎందుకంటే ఈ సినిమా కూడా హిట్టయితేనే ఇండస్ట్రీలో నాలుగు కాలాల పాటు నిలదొక్కుకోగలడు. లేదంటే "ఏదో ఒక సినిమా హిట్టయినంత మాత్రాన తనకో మహా నటుణ్ణే అని విర్ర వీగిపోయాడుగా" లాంటి విమర్శల్ని భరించలేడట.

తనను తానెప్పుడూ మరచిపోలేదు.

ఎప్పుడూ తోట దగ్గరకు వెళ్ళినా ఆ చెరువు గట్టు మీద అలా తన ఒళ్ళో పడుకుని అడిగేవాడు–

"అపూ! పాట పాడవూ!" అని.

తన పాటంటే ఎంత ఇష్టం బావకి? అలా సంధ్యా సమయంలో తన ఒళ్ళో పడుకుని పెట్టి ఇంట్లో తెచ్చుకున్న బెల్లం, వేయించిన వేరుశనక్కాయపప్పు తింటూ తన పాట వినేవాడు.

సంధ్యా సమయం...నా ఒడి పాట..అదే దృశ్యం మరపురాని జ్ఞాపకం.

"చూడమ్మా! కిరణ్ ప్రయోజనకుడవుతాడను కున్నా గాని ఇలా తుపాకి పట్టుకుని అడవులకు పోతాడనుకోలేదు. ఇలాంటి వాడికి మా అమ్మాయిని ఎలా ఇవ్వాలి? ఎంత చెప్పినా ప్రయోజనం లేకపోయింది కదా!" చిన్నప్పట్నుంచి అనుకుంటున్న బంధాన్ని అలా ఒక్క మాటతో కొట్టేశాడు నాన్న అత్తయ్యతో విషయం చెబుతూ.

ఇంట్లో ఎదిరించి కిరణ్‌తో వెళ్ళలేని నిస్సహాయ స్థితిలో తండ్రి మాట జవదాటలేకపోయింది తను.

చివరికి హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ పొజిషన్‌లో వున్న మధుతో తన పెళ్ళి నిశ్చయమైపోయింది.

"అపూ! ఎలాగూ విడిపోతున్నాం కదా! చివరి సారి పాట పాడవూ!"

తను పాట అందుకుంది. తన మబ్బు గుండెల్లోంచి దుఃఖ సముద్రాలు పాటతో కలసి వస్తున్నాయి. అలా పాడుతూంటే తన గుండెల్లో వికసించకముందే వాడిపోయిన మొగ్గలన్నీ కళ్ళ నుంచి బయటకు దూకేస్తున్నాయి.

అలా తామిద్దరూ ఒక చివరి దుఃఖం అనుభవించేటప్పుడు, ఒక వీడ్కోలు కలయికను సృజించుకుంటున్నప్పుడు ఇంకా సెలవని చెప్పక ముందే ఒక విస్ఫోటనం.

తన చెంప ఛెళ్ళు మంది. పాట అకస్మాత్తుగా ఆగిపోయింది.

ఎదురుగా ఉగ్ర రూపంలో నాన్న!

"మరొకరితో పెళ్ళి నిశ్చయమైపోయాక ఏమిటిది? బుద్ధుందా? ఏంరా? దాన్ని ఇకనైనా సరిగా బతకనీయవా?"

కిరణ్ సమాధానం కోసం కూడా చూడకుండా తన చేయి పట్టుకుని విసురుగా లాక్కెళ్ళాడు నాన్న.

తనకు అభిముఖంగా తిప్పుకున్నాడామెను.

*** *** ***

అనుకున్నట్టుగానే కిరణ్ ఓరోజు పొద్దుపోయాక దారి తప్పిన బాటసారిలా తలుపు తట్టాడు. అపురూప ఆనందానికి అవధుల్లేవు. అతనికిష్టమైనవన్నీ కొసరి కొసరి తినిపించింది. అయితే బావ వచ్చాడని మధు కూడా ఇంట్లో వుండటం వల్ల ఆమెకు కొంచెం బెరుకుగా వుంది. అన్నీ వడ్డిస్తున్నా బావతో మనస్ఫూర్తిగా మాట్లాడ లేకపోతోంది.

అత్తగారి చూపులైతే మరీ ఇబ్బందికరంగా వున్నాయి. బావ నలిగిపోయిన బట్టలతో..సాదా సీదాగా వున్న తీరు బహుశః ఆమెకి ఇంట్లో పని చేసే నౌకరును స్ఫురింపజేసి వుండొచ్చు.

ఇక్కడెవరు అర్థం చేసుకుంటారు బావ సిద్ధాంతాల్ని, ఆశయాల్ని? ఎవరు పట్టించుకుంటారు ఒక జీవితం బలిదానం అయిపోతున్న వైనాన్ని?

రాత్రి భోజనాలయ్యాక లాన్‌లో కుర్చీలు వేయించుకుని కూర్చున్నారు అపురూప, కిరణ్. అతని కన్నుల్లో ఏదో ఆశ! ఏదో తపన! ఏదో అడగాలనే ఆరాటం!!

"మే ఐ జాయిన్ యూ" అంటూ మధు కూడా వచ్చి కూర్చున్నాడు. కిరణ్ తన అనుభవాల్ని చెబుతున్నాడు. మధు, అపురూప మంత్రముగ్ధుల్లా విన్నారు. ఆ రాత్రి చాలా పొద్దుపోయింది. కామాక్షమ్మ వచ్చి 'ఇంకేమాటలురా! పొద్దుపోయింది! పడుకోండి! అని మందలించేవరకూ వారికి పొద్దు తెలవలేదు. రెండు రోజులు గడిపి వెడుతూ "ఇక వస్తాను అపూ! చాలా కృతజ్ఞతలు" అన్నాడు కిరణ్.

"అయ్యయ్యో! నువ్వు నాకు కృతజ్ఞతలు చెప్పడమేమిటి బావా?" నొచ్చుకుంటూ అంది అపురూప.

"నువ్విప్పుడు చాలా పెద్దదానివైపోయావు అపురూపా! నన్నింతగా పట్టించుకోవడం చాలా గొప్ప విషయం".